### మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది

# సిగ్గుగా లేదా..?

**- వైద్య శాఖ ఉన్నతాధికారులపై జిల్లా కలెక్టర్ మండిపాటు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**


పైనుంచి పట్టించుకునే వారు లేరు.... కింద స్థాయిలో పనిచేసే వారు లేరు అన్నట్లుగా ఉంది పరిస్థితి. మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది. సిగ్గుగా లేదా..?. ఉన్నత స్థాయిలో ఉన్న మీరు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నట్లు?. పద్ధతి మార్చుకోకపోతే ప్రభుత్వానికి మిమ్ములను సరెండర్ చేస్తాను "... అని వైద్య శాఖ ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. వైద్యశాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు, మార్కాపురం జిజిహెచ్, మాతాశిశు ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోని మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది - ఖాళీలు, వైద్య సంబంధ భవన నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. డెలివరీ, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల కేసుల నమోదు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కేసుల చికిత్సకు అవసరమైన మందులను పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలో వైరల్ జ్వరాల కేసులు నమోదు అయితే ఆ వివరాలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి కచ్చితంగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. వైరల్ జ్వరాలను గుర్తించడంలో క్షేత్రస్థాయిలో ఆశాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాడిలో పడుతున్నాయని, సెకండరీ లెవెల్ ఆస్పత్రులలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. " మీ పరిధిలోని ఆసుపత్రులపై దృష్టి సారిస్తున్నారా... లేదా..?. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీలను నియమించరా..? కనీసం సమీక్షా సమావేశానికి వచ్చేటప్పుడు కూడా నివేదికలు సమగ్రంగా తయారు చేసుకుని రారా ..? " అని డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. " మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని గత నెలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి తాను తనిఖీ చేసినప్పుడు చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి మీరేమి చర్యలు తీసుకున్నారు ..? నాకు రిపోర్టు పంపించాలని చెప్పాను కదా.! ఎందుకు పంపించలేదు..? మీ స్థాయిలో మీరు చెయ్యరు .. నేను చెప్పిన పనీ చేయరా..!?".. అని మార్కాపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంటు రామచంద్ర రావును కలెక్టర్ ప్రశ్నించారు. కీలకమైన శాఖలోని ఉన్నతాధికారుల్లో ఇంత నిర్లక్ష్య ధోరణి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల ఉన్నతాధికారులు అందరూ తమ పరిధిలోని ఆసుపత్రులపై మరింతగా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రోగులతో ప్రవర్తించే తీరుపై ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బంది అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తేలికగా తీసుకోవద్దని, క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు, ఏపీఎంఎస్ ఐడిసి అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

### అక్రిడేషన్ల పై జిల్లాలకు త్వరలోనే

# మార్గదర్శకాలు జారీ చేస్తాం


**- సమాచారశాఖ ఉన్నతాధికారులను కలిసిన ఏపీయుడబ్ల్యూజే బృందం**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**

వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ల విషయంలో సమాచార శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిపైన జిల్లాలకు తగిన మార్గదర్శకాలు త్వరలోనే జారీ చేస్తామని సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్ తెలిపారు. అక్రిడేషన్ల అంశానికి సంబంధించి ఉత్తర్వులను ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్లలో చర్చించింది. కమిటీ లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వటం, విధివిధానాలపైన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం వారితో సుదీర్ఘంగా చర్చించింది. సమాచార శాఖ ప్రధాన కార్యాలయం నుంచి జిల్లాల్లో ఉన్న సమాచార శాఖ అధికారులకు ఇంకా ఎలాంటి ఆదేశాలు వెళ్లకుండానే ...కొన్ని జిల్లాల్లో అక్రిడేషన్లకు ప్రతిపాదనలు పంపాలని పాత్రికేయులకు ఆయా జిల్లా సమాచారం శాఖ అధికారులు కోరుతున్న అంశాన్ని ఏపీడబ్ల్యూజే నాయకులు సమాచార శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపైన స్పందించిన ఉన్నతాధికారులు ఇంకా జిల్లాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, త్వరలోనే వారికి తగిన మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ల్లోని అంశాలను ప్రాతిపదికగా తీసుకొని ఆయా సంఘాలు కు ప్రాతినిధ్య వహించే అంశాలు, ఉన్ననిబంధనలను, పాటించాల్సిన విధి విధానాలను గురించి సమగ్రంగా జిల్లాలోని సమాచార శాఖ అధికారులకు తెలియజేస్తామని వారు చెప్పారు. వివిధ విభాగాల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని ,పనిచేసే ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా అన్యాయం జరగదని వారు హామీ ఇచ్చారు. దీనికి తగిన విధంగానే ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి అక్రిడేషన్ల కమిటీ, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## రాచర్ల ఫారం సమీప పరిసరాల్లో పులి సంచారం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 22**

రాచర్ల మండలం రాచర్ల ఫారం గ్రామ శివారులోని కంచనగుంట తిప్ప ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్టు గుర్తించారు. అక్కడ పులిజాడలు కనిపించడంతో గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ విషయం తెలిసిన వెంటనే అటవీ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పులి సంచరిస్తున్న అవకాశముందని, గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులి సంచారం గమనిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# ఖరీఫ్ సీజన్లో ఎరువుల కొరత లేదు

**- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**

ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడికి తెలియచేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తో కలసి అన్నీ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, నిల్వలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఈ సాగుకు సరిపడా ఎరువులను అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఎరువుల అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదని, ఈ విషయాన్నీ గ్రామ స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేస్తున్నారని మంత్రికి వివరించారు. జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, మంత్రికి తెలియజేసారు.



## మొబైల్ ఫోన్లు అందజేత



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 22**

మండలంలో ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అతి తక్కువ సమయంలోనే రికవరీ చేసిన బాధితులకు శనివారం పుల్లల చెరువు పోలీసు కార్యాలయంలో ఎస్ ఐ సంపత్ కుమార్ అందజేశారు. సీఈఐఆర్.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న బాధితుల వివరాల మేరకు విచారణ చేపట్టి, రికవరీ చేసి అందిస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు. మొబైల్ ఐఎంఈఐ నెంబర్లు బ్లాక్ అయిన తరువాత రిక్వెస్ట్‌ను రిసీ వ్ చేసుకుని మొబైల్‌ను ట్రాక్ చేసి పట్టుకుంటున్నట్టు తెలిపారు.ఆధునిక సాంకేతికతను వినియోగించి, పుల్లలచెరువు మండల పరిధిలో పోగొట్టుకున్న పలువురు బాధితుల మొబైల్ ఫోన్లను గుర్తించిన ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకుని, సంబంధిత బాధితులకు ఎస్.ఐ. సంపత్ కుమార్ బాధితులకు అందజేశారు.బాధితులు తమ పోయిన ఫోన్లు తిరిగి దొరకడంతో ఆనందం వ్యక్తం చేస్తూ, పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 23న గణేష్ విగ్రహాల ఏర్పాటు దారులతో ప్రత్యేక సమావేశం.

**కొమరోలు పోలీస్ స్టేషన్ లు శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 22**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విగ్నేశ్వర విగ్రహాలను ఏర్పాటు చేసుకొని కమిటీ సభ్యులతో ఈ నెల 23వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కొమరోలు పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆ సమావేశంలో వినాయక విగ్రహం ఏర్పాటుకు ముందస్తుగా తీసుకోవలసిన అనుమతులు, పాటించవలసిన నియమ నిబంధనలను జాగ్రత్తలు తదితర అంశాలను విగ్రహాల ఏర్పాటుదారులకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున కొమరోలు పట్టణం తో పాటు మండలంలోని గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోదలచిన కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఎస్సై నాగరాజు కోరారు.

## దైవ సేవకులు దుర్లాభానికి బోధించొద్దు

**సత్యవాక్యాన్ని సక్రమముగా బోధించాలి**



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 22**

మానవ అభిప్రాయాలను కాకుండా దేవుని వాక్యాన్ని మాత్రమే నిష్కలంకముగా బోధించాలని, దుర్లాభానికి బోధించవద్దు. సత్య వాక్యాన్ని తమ వ్యక్తిగత ప్రయోజనాలకు అనువదించుకోకుండా మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదేశములని బోధించరాదని సువార్తికుడు డి యోహాన్ సూచించారు . మానవ లోకానికి ఏసుక్రీస్తు చూపించిన ప్రేమను ఆదర్శంగా తీసుకొని ప్రేమ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. పెద్దదోర్నాల పాస్టర్ల, ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ సదస్సు శుక్రవారం జమ్మి దోర్నాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశ సదస్సు కు పాస్టర్ల యూనియన్ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు. దైవ సేవకుడు బరిగల దేవయ్య మాట్లాడుతూ సత్య వాక్యము విశ్వాసులను స్థిర పరుస్తుంది. దైవ సేవకులు సత్య వాక్యాన్ని మాత్రమే ప్రకటించాలని కోరారు. డైరెక్టర్ డిపి యేసయ్య మాట్లాడుతూ దేవున్ని ప్రేమించాలనేది మొదటి ఆజ్ఞ అయితే రెండవదిగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలనేది పరిశుద్ధ గ్రంధం బోధిస్తుందని, అందుకే దేవుని సువార్తను బోధించాలని కోరారు. ఈ సదస్సులో సువార్తికులు చాట్ల శ్యామ్, చాట్ల విజయ్, రవి, జి బాబురావు,శాంతి వర్ధన్, అబ్రహం నాయక్ ,గౌతం ఎల్లయ్య, సింగ ఏసు, సింగా ఆవులయ్య, సన్నపోగు పోలయ్య, తంగిరాల సురేష్, బాల యేసు, కిన్నెర.సాత్విక్ పలువురు స్వార్ధకులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఆగష్టు 22**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు, పిజిఆర్ఎస్ ఆడిట్ టీమ్ అధికారులతో సమావేశమై శాఖల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతీ రాజ్, ఎడ్యుకేషన్, సిపిడిసిఎల్, మునిసిపల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, దేవాదాయ తదితర శాఖలకు సంబంధించి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు కరెక్ట్ ఎండార్స్మెంట్ ఇచ్చారా లేదా అని, అర్జీదారులు సంతృప్తి చెందారా లేదా అని ఆడిట్ టీమ్ కచ్చితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, ఆడిట్ టీమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి 47,200 ఆర్జీలను పరిష్కరించగా, 42,487 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 16,834 ఆర్జీలను పరిష్కరించగా, 16,796 ఆర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే రీ సర్వే కు సంబంధించి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 8,624 ఆర్జీలను పరిష్కరించగా, 8,609 ఆర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని పిజిఆర్ఎస్ నోడల్ అధికారి పివిఎస్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. డివిజన్ వారిగా ఏర్పాటుచేసిన ఆడిట్ టీంచే పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నోడల్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాల రావు, డిసిహెచ్ఎస్ డా. శ్రీనివాస నాయక్, కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సెక్షన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్ను మరువము వీరన్న...





**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 22**

పుల్లల చెరువు మండల కేంద్రంలో వైసీపీ మండల నాయకులు యర్రగొండపాలెం మాజీ మార్కెట్ యాడ్ వైస్ ఛైర్మన్ కంచర్ల వీరయ్య యాదవ్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డి మాట్లాడుతూ పుల్లల చెరువు మండలానికి ఎన్నో సేవలు అందించిన మన కంచర్ల వీరయ్య అన్న వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం బాధాకరం. ఆయన లేని లోటు తీరనిది.యాదవ్ సామాజిక వర్గానికి, పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు. మండల పార్టీ అధ్యక్ష పదవి పొందడం ఆయన కృషి, నిజాయితీకి నిదర్శనం. ఎవరు ఇబ్బందిలో ఉన్నా ముందుండి అండగా నిలిచిన వ్యక్తి వీరయ్య. నీకు ఎటువంటి ఇబ్బంది రానివ్వను అని నమ్మకం ఇచ్చిన మన పెద్దలు ఈరోజు మనతో లేరన్న విషయం కలచివేస్తోంది.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన కుటుంబ సభ్యులు కూడా కష్టాలను ఎదుర్కొంటూ పార్టీ కోసం శ్రమిస్తున్నారు. అలాంటి కుటుంబానికి మనం అండగా నిలవడం మనందరి బాధ్యత.వీరయ్య ప్రాణం ఉన్నంత వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే అంకితభావంతో పనిచేసి, పార్టీ కోసం విశేషమైన సేవలు అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డీ, వైసీపీ రాష్ట్ర పంచాయతీ వింగ్ భూమిరెడ్డి సుబ్బారెడ్డి, మల్లపాలెం సర్పంచ్ రమణారెడ్డి, వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోర్లకుంట జానకీ రఘు, యర్రగొండపాలెం కన్వీనర్ ముసలరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగష్టు 22**

పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్ర వారంసంతపేటలోని శివం ఫౌండేషన్ నందు ప్రకాశం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మెగా అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసైనికులు జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జిల్లా జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, పైడి యుగంధర్,షేక్. కరిముల్లా, మెట్టు సుబ్బయ్య, కొత్తపట్నం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నున్న జానకిరామ్, మేడిశెట్టి సుబ్బారావు దళవాయి బాబు, పాపిశెట్టి సంతోష్, ఒంగోలు జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ ముత్యాల రామకృష్ణ, మోహన్, జనసేన శ్రీనివాస్, గుమ్మాల కన్నా, బద్దుల నాగరాజు, భూపతి రమేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళలతోనే సమాజ మార్పు సాధ్యం

## - మీడియా సమావేశంలో ప్రజా వాగ్గేయకారులు, కవి, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**

అక్షరాన్ని నిషేధిస్తే ఆగుతుందా, సరస్వతిని అడ్డుకునే దమ్ము ఉందా, ప్రజా సాహిత్యాన్ని నిషేధిస్తే ఆగుతుందా అని ప్రజా వాగ్గేయకారులు, కవి, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ మహోత్సవానికి గోరేటి వెంకన్న ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంసీఏ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోరేటి వెంకన్న మాట్లాడుతూ కళలు, సాంకేతికత, పెట్టుబడి ఇది మూడు కలవకూడదన్నారు. కళ అనేది అంతర్లీనంగా ఉండటం కోసం, శ్రమ దగ్గర ఉండటం, ప్రజలను ఆలోచింపజేసేలా, ఆనందింప చేసేలా ఉండాలన్నారు. వీటికి అతీతంగా ప్రస్తుతం ప్రజలను భయపెట్టడం కోసం, వ్యసన పరులుగా మార్చడం కోసం, ప్రజలలోని మానవ స్వభావంలోని వికృతత్వాన్ని పెంచడం కోసం వినియోగిస్తున్నారన్నారు. అయితే నేటి సినిమాలు బూతు సాహిత్యంతో నిండుకొని, ఇవే అసలైన కళలు అన్న తీరుగా భ్రమింప చేస్తున్నాయన్నారు. అయితే సినిమా చాలా గొప్పదని, అదే సినీ రంగంలో తమన్ బోస్, సత్యజిత్ రే, హృతిక్ ఘటక్ వంటి గొప్ప కళాకారులు, దర్శకులు ఉన్నారని పేర్కొన్నారు. అయితే నేటి సినిమా వికృతం,, భయానకం, రాచరికం తో కూడిన హింసా సంస్కృతిని పెంచి పోషిస్తుందన్నారు. అయితే నేటికీ ప్రజా కళలకు, జానపదాలకు, పౌరాణిక సాహిత్యానికి ఇటువంటి ఆదరణ తగ్గలేదన్నారు. చీమకుర్తి నాగేశ్వరరావు, రజనీ భాయ్, ఏవి సుబ్బారావు వంటి వారి కళలకు నేటికీ ప్రాచుర్యం ఉందన్నారు. అన్నమాచార్యులు, త్యాగయ్య, మంగళపల్లి బాలమురళీకృష్ణ లాంటి వారి సాహిత్యానికి ఎల్లప్పుడూ ఆదరణ కొనసాగుతుందన్నారు. అక్షరాన్ని నిషేధించే దమ్ము ఎవరికీ లేదన్నారు. సరస్వతిని ఎవరన్నా బంధించగలరా అని ప్రశ్నించారు. నిషేధించిన పుస్తకాలు మరింతగా ప్రజాదారణ పొందుతాయన్నారు. సన్నాయి లో ఉండే కళా ఆసక్తిని తగ్గించగలరా అని ప్రశ్నించారు. ప్రజా గాయకుడు గద్దర్ నుండి నేటి అనేకమంది కళాకారుల వరకు ప్రజా గాయకులు ప్రజల ఆదరణ మన్ననలు పొందుతూనే ఉన్నారన్నారు. నిజమైన కళలకు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఎర్రజెండా బిడ్డను అని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల పోరాట చరిత్రను పురస్కరించుకొని ఒంగోలులో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా గత మూడు రోజులుగా ఒంగోలులో ఒంగోలు కళా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులో గత మూడు రోజులుగా కళాకారులు, అభ్యుదయ గీతాలతో, ఆలోచనలు రేకెత్తించి, చైతన్యపరిచే నాటికలతో, స్ఫూర్తిదాయకంగా నిలిచే నృత్యాలతో కళా ప్రదర్శనలు ఇస్తుందన్నారు. అలాగే 23వ తేదీన జరిగే భారీ ప్రజా ప్రదర్శనలో, బహిరంగ సభలో వెయ్యి మంది కళాకారులతో, 100 గొంతుకులతో, 100 పాటలతో, 100 దప్పులతో, 100 కోలాట కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణతో పాటుగా జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రామకృష్ణ, పాట వెంకన్న, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లకు వృత్తి పన్ను రద్దు చేయాలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 22**

ఎల్ఐసి ఏజెంట్లకు వృత్తి పన్నును రద్దు చేయాలని ఏజెంట్లు యూనియన్ , ఏఓఐ ( సిఐటియుఅనుభంద) అధ్యక్షులు బెజవాడ శివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం నందు వై బ్రహ్మయ్య అధ్యక్షతన యూనియన్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి, ఏజెంట్లు సంక్షేమము కోసం, ఏఓఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది అన్నారు. జిఎస్టి రద్దు చేయాలని మొదటి నుంచి ఏవోఐ ఆధ్వర్యంలో అనేక రకాల పోరాటం నిర్వహించాలని తెలిపారు. బీమా సుగంను నిలిపియటంలో మరియు అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని ఐఆర్ డిఐఏ ఆఫీస్ వద్ద ,మరియు ఢిల్లీలోని జంతర్ మంత వద్ద మహా ధర్నా నిర్వహించామన్నారు . ఎల్ఐసి ని కాపాడాలని ఏజెంట్లను రక్షించాలని , నినాదంతో యూనియన్ ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఏజెంట్లు ఎక్కువమంది సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ నాయకులు సీఎం కొండయ్య , వీకే రావు, అనూక్, ఎస్ కొండలరావు, మీనిగ మధుసూదన్ రావు, లక్ష్మయ్య, కైపు వెంకటేశ్వర రెడ్డి ,రాయళ్ళ సుబ్బరాయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సుస్థిర అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యం





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 22**

గ్రామాల సుస్థిర అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కొమరోలు మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య పేర్కొన్నారు. పంచాయితీ పురోగతి సూచిక అనే అంశంపై మండలంలోని ప్రజాప్రతినిధులకు అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం కొమరోలు లోని వెలుగు కార్యాలయ భవనంలో ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు ఎంపీడీవో వి సి హెచ్ చెన్నారావు అధ్యక్షత వహించగా, ఎంపీపీ కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు .అందువల్ల మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా కృషిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని కోరారు .ఎంపీడీవో చెన్నారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కలంగా నిధులు మంజూరు చేస్తున్నాయని, వాటితో గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. అయితే జరిగిన అభివృద్ధి వివరాలు కేంద్ర ప్రభుత్వానికి అందకపోవటంతో కేంద్ర ప్రభుత్వం జాబితాలో మన రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి సంబంధించిన వివరాలు నమోదు కాలేదని తెలిపారు .అందువలన కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పురోగతి సూచిక అనే అంశంతో గ్రామాల అభివృద్ధి, వాటి కేటాయించిన నిధులు ,ఖర్చు చేసిన నిధులు అందుకు సంబంధించిన వివరాలు తదితర వన్నీయు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించే ఏర్పాటు చేయవలసి ఉన్నదని ఆయన తెలిపారు. అందువల్ల అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు అందుకు విడుదలైన నిధులు వివరాలను, ఖర్చు చేసిన నిధుల వివరాలను, ఎప్పటికప్పుడు అప్లోడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని గంగాదేవి పల్లె దేశస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికై కేంద్ర ప్రభుత్వం నుంచి కోటి రూపాయల పారితోషకాన్ని పొందిందని, అందువల్ల గంగాదేవి పల్లి గ్రామపంచాయతీని ఆదర్శంగా తీసుకుని కొమరోలు మండలంలోని గ్రామాలను కూడా అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. శిక్షణా తరగతుల రిసోర్స్ పర్సన్ అల్లినగరం గ్రామ సచివాలయ కార్యదర్శి పోతుగంటి దస్తగిరి శిక్షణా తరగతులకు హాజరైన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలైన 17 లక్షాలు, తొమ్మిది థీమ్ ల గురించి ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా వివరిస్తూ శిక్షణ ఇచ్చారు . కొమరోలు మండలంలో 27 మంది ప్రజాప్రతినిధులు ఉండగా శిక్షణా తరగతులకు కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, బాదినేనిపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి మాత్రమే ప్రజాప్రతినిధులుగా హాజరయ్యారు. ఇక కొమరోలు మండలంలో దాదాపు పది శాఖల అధికారులు ఉండగా వారిలో మండల విద్యాశాఖ అధికారి 2 బొర్ర వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, కొమరోలు పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి వినోద్, హౌసింగ్ ఏఈ జి .కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిని రాజశ్రీ మాత్రమే అధికారులుగా హాజరయ్యారు. వారితో పాటు గ్రామ సచివాలయాల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**

పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఒంగోలు నందు ఘనంగా నిర్వహించిన పుట్టిన రోజు వేడుక సందర్భంగా సమత మహిళ వేదిక వృదుల ఆశ్రమం నందు కేక్ కట్ చేసి,వృద్ధులకు కావలసిన నెలవారి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అయినాబత్తిన.ఘన శ్యామ్, చిరంజీవి రాష్ట్ర యువత పైడి.యుగంధర్, షేక్ కరిముల్లా, దుంబు, కాపునాడు నాయకులు దాసరి.పిచ్చయ్య, మల్లి, ఉదయ్,అశోక్, అంజి, మహేష్,శ్రీను మెగా ఫ్యాన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘన శ్యామ్ మాట్లాడుతూ సేవ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ ఎప్పుడూ ముందుంటారని చిరంజీవి గారు సేవకి ఎంతో మందికి ఆదర్శప్రాయం అని కొనియాడారు.

## మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు అభిమానులకు సంక్రాంతి పండగ లాంటిది - బాషా



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 22**

పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ఆయన అభిమానులకు సంక్రాంతి పండుగ లాంటిదని కనిగిరి నియోజకవర్గ చిరంజీవి అభిమానుల సంఘం అధ్యక్షుడు షేక్ మస్తాన్ బాషా తెలిపారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా బాషా ఆధ్వర్యంలో స్థానిక గార్లపేట రోడ్డులో ఉన్న వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాషా మాట్లాడుతూ ప్రతి ఏటా చిరంజీవి పుట్టినరోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన సేవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చిరంజీవి గారి పుట్టినరోజును అభిమానులు పెద్ద పండుగలాగా చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి దొరస్వామి నాయుడు, కనిగిరి జనసేన మండలపార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్, మెగాస్టార్ అభిమానులు ఖాదర్, రంగారావు, ఖాజా, ప్రవీణ్, అక్బర్, వంశి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం

### సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి



**పెద్దదోర్నాల పెన్ పవర్ ఆగస్టు 22**

మండల కేంద్రంలోని పీర్ల చావడి బజార్ చెందిన కే వెంకటేశ్వర్లు అలియాస్ పెద్దపండు అల్లం పూరి కిట్టు 5000 రూపాయలు సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంలో కే వెంకటేశ్వర్లు పెద్దపండు మాట్లాడుతూ ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 22**

పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలకసంఘం కార్యాలయంలో శానిటరీ సెక్రెటరీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో నూరుశాతం ఇంటింటి చెత్తను సేకరించి తడిచెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్తను వేరు చేయాలన్నారు. మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలములను గుర్తించి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలములలో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఉంచాలని, యాంటీ లార్వాల్ పిచికారి చేపట్టాలన్నారు. పారిశుద్య విభాగమునకు సంబంధించి ఫిర్యాదులను సత్వరమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు జరుగు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర 2047లో భాగంగా హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ శానిటరీ సెక్రెటరీల తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

### పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు అట్టలు వాడాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 22**

గిద్దలూరు మండలం సంజీవరావుపేట , వెల్లుపల్లి గ్రామాల్లో ఆత్మ పథకంలో భాగంగా ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేశారు . సంజీవరావు పేటలో పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు అట్టలు (పసుపు పచ్చ, బులుగు, తెలుపు అట్టలు) ఉపయోగించుటపై ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేసి వాటి వలన కలిగే ఉపయోగాలను వివరించారు. పసుపు పచ్చ జిగురు అట్టలు ఉపయోగించడం వలన పేనుబంక, ఆకు తోలుచు పురుగులు,తామర పురుగులు, పచ్చ దోమ,ఈగలు, తెల్లదోమ మొదలైన కీటకాలను ఆకర్షించి నిర్మూలించడానికి ఉపయోగపడతాయని. బులుగు రంగు జిగురు అట్టలు తామర పురుగులు ఆకు తులుచు పురుగులు నివారణకు, తెలుపు రంగు జిగురు అట్టలు పేను బంక, తామర పురుగులు, తెల్ల దోమలు నివారణకు ఉపయోగపడతాయని, ఎకరాకు పది చొప్పున అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవడం వలన పురుగుమందులు వాడకం తగ్గించవచ్చని సూచించి జిగురు అట్టల పంపిణీ చేశారు. వెల్లుపల్లి గ్రామంలో రసాయనిక ఎరువులు(యూరియ, కాంప్లెక్స్



ఎరువులు ) వినియోగాన్ని తగ్గిస్తూ జీవ ఎరువులు , నానో ఎరువులు అయినా నానో యూరియా, నానో డిఏపి వాడకంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు జీవ ఎరువులు , నానో ఎరువులు యొక్క ఉపయోగాన్ని తెలియజేస్తూ ఖర్చును ఏ విధంగా తగ్గించుకోవాలో తెలియజేసి, నానో యూరియా, నానో డి ఏ పి రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శంకరమ్మ, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్ కుమార్ సేవలు అభినందనీయం.

### బదిలీపై వెళుతున్న మేనేజర్ మోహన్ కుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికిన ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది.




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 22**

కొమరోలులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అభివృద్ధికి, ఖాతాదారు లకు బ్యాంకు మేనేజర్ వై మోహన్ కుమార్ అందించిన మెరుగైన సేవలు అభినందనీయమని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ పేర్కొన్నారు. కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో గత మూడు సంవత్సరాలుగా మేనేజర్ గా పనిచేస్తూ బదిలీలలో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లి సమీపంలోని వాల్మీకిపురం బ్రాంచ్ కి మేనేజర్ గా బదిలీ అయ్యారు. ఆ సందర్భంగా శుక్రవారం కొమరోలు లోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో బదిలీపై వెళ్తున్న మేనేజర్ మోహన్ కుమార్ కు బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మోహన్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధికి చేసిన కృషిని, ఖాతాదారులకు కల్పించిన మెరుగైన సౌకర్యాలు సేవలను కొనియాడుతూ, మోహన్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆ సందర్భంగా మేనేజర్ మోహన కుమార్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళుతున్న బ్యాంకు మేనేజర్ మోహన్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులు ,బ్యాంకు శ్రేయోభిలాషులు ,బ్యాంకు సిబ్బంది సహాయ సహకారాలతో గత మూడు సంవత్సరాలలో 32 కోట్ల మేర బిజినెస్ పెంచగలిగామని, 18 కోట్ల మేర డిపాజిట్లు సేకరించగలిగామని అంటూ తనకు సహకరించిన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు ,,బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పలువురు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది మోహన్ కుమార్ సేవలను కొని యాడి మోహన్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఫరూక్, విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వరరావు తో పాటు పలువురు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది లక్ష్మీ ప్రసన్న, యమున, గాయత్రి, జోత్స్న ,హేమ , భాష నరసింహ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరటి గెలలకు కవర్లు వాడటం బహుళ ప్రయోజనం

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 22**

అరటి గెలలకు కవర్లు ఏర్పాటు చేయడం బహుళ ప్రయోజనమని గిద్దలూరు ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ పేర్కొన్నారు. ఆత్మ పథకంలో భాగంగా శుక్రవారం కొమరోలు మండలం పాముూరు పల్లె గ్రామంలో ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ మాట్లాడుతూ, అరటి తోటలు సాగు చేస్తున్న రైతులు పంటల దిగుబడి కి సూచనలు సలహాలు పాటించాలని కోరారు. అరటి గెలలకు కవర్లు వాడటం వలన అరటి పండ్లను చీడా పీడలు ,తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. అంతేకాక కాయ నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చని వివరించారు? అరటిలో డ్రిప్పు ద్వారా చెట్టుకు ఎరువులను అందించడం వల్ల కలిగే లాభాలను ఆమె వివరించారు. ఫర్టిగేషన్ ద్వారా ఎరువును అందించడం వలన పండ్ల నాణ్యత పెరుగుతుంద ని తెలిపారు . కార్యక్రమంలో రైతులకు పండ్ల కవర్లు, డ్రిప్ ద్వారా వాడే ఎరువులు తదితర వాటిని విష్ణు ప్రియ



పంపిణీ చేశారు .ఆ కార్యక్రమంలో పాముూరు పల్లి గ్రామానికి చెందిన ఉద్యానవన పంటల రైతులు పాల్గొన్నారు.

## వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ సీపీఐ

### 28వ రాష్ట్ర మహాసభలకు తరలిరండి




**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 22**

వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి జివి గురు నాథం శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కలిపించేలా ఉద్యమించిన పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీకి అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలో సీపీఐ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనకు పాదయాత్రలు, పోస్ట్ కార్డు ఉద్యమాలు, సంతకాల సేకరణ వంటి ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కార్మికులు పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగిందనారు. సీపీఐ 28 వ రాష్ట్ర మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలకు సంబంధించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిందని వివరించారు. కేవలం యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి సుమారు వెయ్యి మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నిండా ముంచిన కూటమి ప్రభుత్వం

## వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి









**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 22**

సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నిండుగా కూటమి ప్రభుత్వం ముంచిందని వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నల్లగుంట్ల కొర్రపోలు రామచంద్రకోట గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటినీ మరచి ప్రజలకు పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం చేపడుతుందని ఆయన దుయ్య బట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసగించి ప్రజలకు వాటి ఫలాలను అందించకుండా ఇప్పటికే ఒక సంవత్సరకాలం ఎగ్గొట్టడం జరిగిందని అదేవిధంగా అరకొరగా పథకాలను అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కూటమి మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాన్ని చేపట్టి స్కానర్ ద్వారా ప్రతి కుటుంబానికి వెళ్లి వారికి అందినటువంటి ఫలాలు రావలసినటువంటి నిధుల గురించి వివరంగా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కనుక ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ఉధృతంగా కొనసాగుతుందని ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండ కట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గం కన్వీనర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి. రామచంద్ర కోట సర్పంచి దర్శనం యోబు. కొర్రపోలు సర్పంచి భూమిని ఈరన్న మండల బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి మాజీ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు ఓ నాగేశ్వరావు . వెన్న వెంకీ రెడ్డి. గద్దలపాటి వెంకటేశ్వర్లు. కొట్టే రోజు మేరీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రములివ్వు వరలక్ష్మి !!

- శ్రీగిరికి శ్రావణ శుక్రవార శోభ
- కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 22**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శ్రావణ శుక్రవార శోభతో.. భక్తుల రద్దీతో కళకళలాడింది. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వేద పండితులు పొదిలి భానుప్రకాశ శర్మ , శనగవరపు రవితేజ భక్తులచే శాస్త్రోక్తంగా వరలక్ష్మీ పూజ..కుంకుమార్చన నిర్వహింప చేసారు. వరలక్ష్మీ వ్రతంతోపాటు వరలక్ష్మి పూజ చేయడం వల్ల సిద్ధించే విశేష పుణ్య ఫలం.. సమకూరే సౌభాగ్య సంపదల గురించి వారు భక్తులకు సుబోధకంగా వివరించారు. కుంకుమార్చనకు అవసరమైన పూజా సామగ్రితోపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి, మహాలక్ష్మి అమ్మవారి రూపులను ఆలయ నిర్వాహకులు భక్తులకు ఉచితంగా అంద చేసారు. ఆలయ అర్చకులు శ్రీవారికి శుక్రవార విశేష అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీ వీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి,.అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఆన్లైన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన




**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 22**

ఆన్లైన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ మీ వేమన హెచ్చరించారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాట్సాప్ లో వచ్చే తెలియని లింక్స్, ఏపీకే ఫైల్స్ పై క్లిక్ చేయొద్దని సూచించారు. అలా క్లిక్ చేస్తే వారి అకౌంట్లో నగదు మాయమవుతుందని ఎస్ఐ చెప్పారు. అటువంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వేమన కోరారు. ఈజీ మనీ కోసం ఆశపడుతూ, ఎంతోమంది ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన చెప్పారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు త్వరలో ప్రజా సదస్సులు నిర్వహించనున్నామని ఎస్సై వేమన చెప్పారు. ఇప్పటికే అటువంటి మోసపూరిత యాప్స్ పట్ల యువతలో అవగాహన కలిగించేందుకు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. డబ్బులు ఎవరికీ ఊరికే రావని, అత్యాశకు వెళ్లి, అసలుకే మోసం తెచ్చుకోవద్దని ఎస్ఐ వేమన సూచించారు. ఏది ఏమైనాప్పటికీ ప్రజలు మోసపూరిత యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఆర్థిక లావాదేవీల విషయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని ఎస్ ఐ వేమన కోరారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి....



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 22**

వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేయనున్న గణపతి మండపాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని విలేకర్ల సమావేశంలో సీఐ ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు అందరూ సహకరించాలన్నారు. అనుమతి లేకుండా ఏర్పాటుచేసే మండపాల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల నిర్వాహకులు కొన్ని నిబంధనలు పాటించాలని సూచించారు. మండపం ఏర్పాటుచేసే ప్రాంతం వాహనాల రాకపోకలకు ఆటం కం కలిగించకూడదని,రహదారిని అడ్డుకునే విధంగా ఉండకూడదని, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే లౌడ్ స్పీకర్లు ఉపయోగించేప్పుడు అనుమతించిన సమయాల్లోనే వాడాలని, అతి శబ్దం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల విషయంలో ప్రతి మండప నిర్వాహక సంఘం పోలీ సులతో సమన్వయం చేసుకోవాలని, ర్యాలీలు లేదా శోభాయాత్రలు చేపట్టాలంటే ముందు గానే తెలియజేసి అనుమతులు పొందాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. ప్రభుత్వం, పోలీసులు నిర్దేశించిన నిబంధనలు పాటిస్తే ఎటువంటి సమస్యలు ఉండవని, అన్ని అనుమతులు పొందిన మండపాలకు పోలీసులు పూర్తి భద్రత కల్పిస్తారని తెలిపారు. అలాగే బెట్టింగ్ యాప్ లలో పెట్టుబడులు పెట్టడం నేరం అని అటువంటి యాప్ లను దేశంలో నిషేధించారని సిఐ అన్నారు. సోషల్ మీడియా వేదికగా కొంత మంది ప్రజలనుమోసపూరిత యాప్ లతో మోసపుచ్చుతున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.కొత్తగా మార్కెట్ లోకి వచ్చిన యాప్ లు మాస్టర్, హాగ్,షేర్ బూస్టర్, హీజ్ ఇవన్నీ మోసపూరిత యాప్ లు వచ్చాయని ఈ యాప్ లను నమ్మి యువత మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

## పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## ఎస్ఐ ఎం వెంకటేశ్వర్ల నాయక్




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 22**

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి అని సిఎస్పురం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్ల నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని కోరారు. పోలీస్ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తులపై పోలీసులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ల వాడకంపై నిషేధం ఉంటుంది. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేయకూడదన్నారు. శాంతి, సామరస్యంతో ఉత్సవాలు జరుపు కోవాలన్నారు గణేష్ మండపాలు రోడ్డుపై పెట్టొద్దాన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయకుని మండపాల సమీప ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# బాల్య వివాహాలు నిషేధిద్దాం

## బాలల హక్కులను కాపాడదాం - ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 22**

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి డివిజన్ అధికారి కార్యాలయంలో బంగారు బాల్యం కనిగిరి డివిజన్ కమిటీ, ఐసిడిఎస్ , గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహల నిరోధక చట్టం 2006పై అవగాహన గోడ పత్రికను ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది. ఈసందర్బంగా ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రుల్లో అవగాహన లేక పోవడం వల్లనే చిన్నతనంలోనే పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100, ఐసీడీఎస్ సీడీపీవో, చైల్డ్లైన్ 1098, తహసీల్దార్, సీడీపీవో, గ్రామస్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు. ఈచట్టం ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం చేయాల్సి ఉంటుంది. అలా కాదని పెళ్లి చేస్తే పెళ్లి కుమారుడికి, అతని తల్లిదండ్రులకు, పెళ్లికి హాజరైన వారికి, వివాహం చేసిన పురోహితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం వుందని అన్నారు. మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మైనర్ బాలికను వివాహం చేసుకుని జీవనం సాగిస్తే వరుడు, అతని తల్లిదండ్రులు, బాలిక తల్లిదండ్రులు, బంధువులకు పోక్సో చట్టం ప్రకారం 10 నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి,బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఎరువారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మంది పేకాటరాయళ్ల అరెస్టు

## పేకాటరాయళ్లను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ బి. బ్రహ్మనాయుడు .

**పెన్ పవర తర్లుపాడు ఆగస్టు 22**

మండలంలోని బుడ్డపల్లి గ్రామ శివారు పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు తర్లుపాడు ఎస్సై బి. బ్రహ్మనాయుడు తెలిపారు. కొన్నాళ్లుగా గ్రామ శివారు పొలాల్లో పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం బుడ్డపల్లి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి వద్ద నుండి రూ. 3250 రూపాయలను, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పచ్చర్ల వెంకటాపురం గ్రామంలో భార్యను హత్య చేసిన భర్త

**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 22**

బెస్తవారిపేట మండలం పచర్ల వెంకటాపురం గ్రామంలో భార్యను భర్త గొంతు కోసి హత్య చేసి సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే పచ్చర్ల వెంకటాపురం గ్రామానికి చెందిన పగ్గాల వెంకటేశ్వర్లు తన భార్య రామలక్ష్మమ్మ(45) గొంతు కోసి హత్య చేశాడు. భార్యాభర్తలు ఇరువురు తూర్పు వైపునున్న తమ సొంత మొక్కజొన్న తోటకు వెళ్లినట్లు సమాచారం. అక్కడ వెంకటేశ్వర్లు భార్యను మధ్యాహ్నం సమయంలో గొంతు కోసి హత్య చేసి అక్కడినుంచి పారారు అయినట్లు తెలిసింది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఈ సంఘటన జరగగా సాయంత్రం సమయంలో వెంకటేశ్వర్లు తన తమ్ముడు కి ఫోన్ చేసి మీ వదినను మొక్కజొన్నతో పొలంలో గొంతుకొసి చంపినాను అని సెల్ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. భయాందోళనలు గురైన వెంకటేశ్వర్ల తమ్ముడు బేస్తవారిపేట పోలీసులకు సమాచారం అందించారు. బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి,సిఐలు శుక్రవారం సాయంత్రం సంఘటన స్థలానికి వెళ్లి హత్య జరిగిన ప్రదేశాన్ని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ విషయంపై కేసు నమోదుచేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలకు వివాహం కాగా, ఒక కుమారుడు హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. భార్యపై అనుమానంతో భార్య రామ లక్ష్మమ్మను వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు సమాచారం.

# ఇంటింటికి వైకాపా నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పై అవగాహన









**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 22**

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరిస్తూ కందుకూరు మండలంలోని మహదేవపురం గ్రామ పంచాయతీలోని మాల్యాద్రి కాలనీలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఈదర రమేష్ మాట్లాడుతూ బాబు పాలన అంతా మోసం అని పేద ప్రజల సంతోషంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ , గుల్లా రోశయ్య, ఓరుగంటి నరసింగరావు, మదన్ మోహన్ రెడ్డి, పొటికలపూడి రమేష్, మాల్యాద్రి, రఘు, చందలూరి రాము, గంజాపు మాదవ, కందుకూరి శ్రీను, చంగా మాలకొండయ్య, చంగా సుబ్బరావు, కానాటి రామచంద్రయ్య, మండల వైయస్ఆర్ సీపీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ పవన్, బొల్లిబోయున వేణు, పార్టీ కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 22**

మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఐక్య ఉపాధ్యాయ దోర్నాల మండల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించేటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని పెద్దబొమలాపురం మరియు రామచంద్ర కోట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల చింతల మరియు మర్రిపాలెం రిజర్వుడు ఫారెస్ట్ పాఠశాలను సందర్శించడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి తగు పరిష్కారాలు చూపిస్తామని చెప్పడం జరిగింది. నిరంతరం ఉపాధ్యాయ సమస్యల కృషికి పాటుపడేటువంటి సంఘం యుటిఎఫ్ అని మండల శాఖ అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మందగిరి వర్ధన్ బాలకృష్ణ నాయక్, భాష ,ఏడుకొండలు వీర భద్రారెడ్డి, సీనియర్ నాయకులు కాశిరెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

## మహిళ బోర్ ఆపరేటర్ పై దాడి, నిరసన పోలీసులకు పిర్యాదు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు22**

మార్కాపురం 35వ వార్డులో మున్సిపల్ బోర్ ఆపరేటర్ హసీనా పైన కొందరు మహిళలు దాడి చేశారు. సాగర్ నీరు వస్తుండటంతో బోరు ఆపడానికి వెళ్లిన హసీనాపై దాడి జరగగా, ఆమె పోలీసులకు, కమిషనర్ ఫిర్యాదు చేసింది. బోర్ ఆపరేటర్ల పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.దాడి చేసిన వారిపై చర్యలు లేనిపక్షంలో ర్యాలీలు, నీటి సరఫరా నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.


## ఘనంగా ప్రపంచ జానపద, పౌరాణిక కళాకారుల దినోత్సవ వేడుకలు



**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 22**

ప్రపంచ జానపద, పౌరాణిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కళాకారులు ఘనంగా శుక్రవారం ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ పాటలు పాటలు పద్యాలు నృత్యాలు సామెతలతో సమూహాముగా జీవించే వారి జీవన విధానం జానపదం, పౌరాణికం, జానపదం అనే పదాన్ని 1846 సంవత్సరంలో ఆగస్టు 22న తొలిసారి ఉపయోగించిన విలియం జాన్ దారుస్ అనే భాష శాస్త్రవేత్త స్ఫూర్తితో వరల్డ్ కళాకారుల దినోత్సవమును ప్రతి సంవత్సరం ఆగస్టు 22వ తేదీన జరుపుకుంటామని అన్నారు ఆంధ్రుల వికాసంలో ప్రత్యేకంగా జానపద పౌరాణిక నాటకాలు జనజీవన సంస్కృతికి ప్రతిబింబాలని, జీవన సమరంలో సుఖదుఃఖాలను చేసుకొని వెలిసిన విజ్ఞాన వినోదాలు గా రూపొందాయని అన్నారు కళకు ఎన్నో రూపాలు కలవని ప్రజల గుండెల్లో పాతుకుపోయి పద్యాలు పాటలు ఇప్పటికీ పల్లెల్లో పాడుకుంటూ ఉంటున్నారని అన్నారు పూర్వం నుండి మన జన సంస్కృతికి ప్రతిబింబం జానపదం అని, అప్పటి రోజుల్లో చలనచిత్రాలు, టీవీలు లేని రోజుల్లో ప్రజలు కళాకారులను ఎంతో ఆదరించే వారిని, సాంస్కృతిక ఆచార్య వ్యవహారాలకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని అన్నారు ఇప్పటికీ స్వార్థం ఎరగని ఆదర్శప్రాయులు కళాకారులని, పౌరాణిక జానపద వేషధారణతో నిర్వహించే కళాకారులు నవరసాలు వల్లించే ప్రదేశంతో మన సంస్కృతికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, వివిధ ప్రదర్శన కళారూపాలను కనిపించే గేయాలు ఎంతో వినోదాన్ని ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు ఇప్పటికే చాలా చోట్ల జానపద కళారూపాల్లో బుర్రకథలు, హరికథలు కనుమరుగయ్యాయని అన్నారు అప్పటి కళాకారులు శ్రమ నుంచి ఆవిర్భవించి పద్యాలు గేయాలు కళారూపాలకు ప్రాణం పోసిందని అన్నారు రకరకాల హార్మోనిస్ట్, తబలా, మ్యూజిక్ వేషధారణతో వివిధ కళారూపాలు ఏర్పడ్డాయని అన్నారు పౌరాణికంలో సత్య హరిచంద్ర, బ్రహ్మంగారి జీవిత చరిత్ర, చింతామణి, బాలనాగమ్మ, శ్రీకృష్ణార్జునయుద్ధం అనేక పౌరాణిక నాటకాల పద్యాలు గ్రామాలలో ప్రజలనుండి వినిపిస్తున్నాయి కానీ ఇప్పటికీ కళాకారులు వేషధారణతో వేదికపై ప్రదర్శించి కళారూపానికి జీవం పోస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కానీ చాలామంది కళాకారులు జీవనోపాధి లేక ఆర్థికంగా బలహీనపడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం కళాకారులను గుర్తించి ఆర్థికంగా నష్టపోకుండా ప్రోత్సహించాలని కోరారు.

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 22**

సెప్టెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్ గిద్దలూరు కోర్ట్ నందు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టవలసినదిగా రెవిన్యూ,బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులకు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ , మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ ఏ.ఓంకార్ తెలిపారు . కోర్ట్ ల వరకు వెళ్లని ప్రీలిటీగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవలసినదిగా తెలియజేశారు. కోర్టులలోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ,భరణం కేసులు ,గృహహింస కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవలసినదిగా జడ్జి తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ ల సమగ్ర అభివృద్ధిని బలోపేతం చేయాలి.

### మండల అధ్యక్షురాలు కడప లక్ష్మీ



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 22**

గిద్దలూరు గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధిని బలోపేతం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన మండల స్థాయి వర్క్ షాప్ లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అంటే గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధిని పురోగతిని పనితీరును అంచనా వేయడానికి ఉద్దేశించిన ఒక బహుళ రంగాల సూచిక అని తెలిపారు. ఇది ఆర్థిక కార్యకలాపాలు సామాజిక సూచికలు వంటి వివిధ అంశాలను పరిగణలోనికి తీసుకుంటుందని ఈ సూచికను గ్రామపంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది దీని ముఖ్య ఉద్దేశ్యాలు గ్రామ పంచాయతీల అభివృద్ధిని అంచనా వేయడం అట్టడుగు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి రమణారెడ్డి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీల పురోగతి పై శిక్షణ

### ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 22**

గ్రామీణా అభివృద్ధికి పంచాయతీలు కేంద్ర బిందువుగా నిలుస్తాయని, పంచాయతీ పురోగతి సాధించుటకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య తెలిపారు శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ పురోగతి సూచిక 2.0 పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు శిక్షణా కార్యక్రమములో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ స్థాయిలో ప్రగతి సూచికను గుణాంకాల రూపంలో రూపొందించుకోవడం ద్వారా స్థానిక అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను అమలు చేయవచ్చని అన్నారు. పంచాయతీ లలో నెలకొన్న సమస్యల పట్ల శ్రద్ధ కనబరిచి పరిష్కార మార్గం చూపించాలని, సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు పాఠశాలలో విద్యార్థులకు పరిశు భ్రత దానివల్ల కలిగే లాభాలను అవగాహన కల్పించాలని, పంచాయతీలు అభివృద్ధి చెందితే మండలం అభివృద్ధి చెందుతుందని, జిల్లాలో మంచి గుర్తింపు వస్తుందని, మీరంతా సహకరించి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు అభివృద్ధి ఫీల్డ్ లెవెల్ లో పని చేస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది తమ యొక్క శాఖలకు చెందిన 164 డేటా పాయింట్ ఖచ్చిత మైన వివరాలను తగు ఫార్మాట్ ప్రకారం పంచాయతీ కార్యదర్శి వారికి అందజేయాలని సూచించారు వల్లె ప్రగతికి ప్రతి అధికారి కృషి చేయాలని ప్రభుత్వాల లక్ష్యాలను చేరుకోవడానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు పేదరికం లేని మరియు జీవనోపాధుల కలిగిన పంచాయతీ, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ, బాలిక స్నేహపూర్వక నీరుసమృద్ధి పచ్చదనం పరిశుభ్రత స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళా స్వేచ్ఛ తదితరు అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య,మండల విద్యాశాఖ అధికారి జె. ప్రసాద్ రావు, ఏపిఎం లక్ష్మీనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**పొదిలి, పెన్ పవర్ , ఆగస్టు 22**

పొదిలిలో శుక్రవారం నాడు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ జరిగింది. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ర్యాలీని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక శివాలయం నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీ పెద్ద బస్టాండ్ వరకు సాగింది. విద్యార్థిని విద్యార్థులు, మానవత కమిటీ తోపాటు పలువురు ర్యాలీలో పాల్గొన్నారు. శాంతి ప్రదర్శనలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కాటూరి నారాయణ బాబు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కే వెంకటసుబ్బారెడ్డి, కే ఎల్లమందరెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, అప్పల సత్యం, టెక్కలి శేషగిరిరావు, పేర్ల వెంకట శ్రీనివాసరావు, వై వెంకటేశ్వర రెడ్డి, వరి కుటి శిరీష, సామి పద్మావతి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.





## రైతుల నైపుణ్యాభివృద్ధియే ప్రధాన లక్ష్యం







**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు22**

రైతుల యొక్క నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అని మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని నాయుడు పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం 14 వారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విత్తనం విత్తడంతో మొదలై పంట కోత వరకు వారానికి ఒకరోజు చొప్పున 14 వారాలు రైతులకు పంటల ఎంపిక, మట్టి నమూనాల సేకరణ విత్తనాల మొలకెత్తింపు పరీక్ష, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు, చీడపీడలు, మిత్ర పురుగుల సంరక్షణ మొదలగు అంశాలలో రైతులను నిష్ణాతులను చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరణ ఎలా చేయాలో ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## డిటిసికి అధునాతన కంప్యూటర్‌ను బహూకరించిన ఆక్స్ ఫర్డ్ స్కూల్




**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 22**

త్వరలో నెల్లూరు జిల్లా పోలీసు శిక్షణా కళాశాలలో ప్రారంభం కాబోతున్న పోలీస్ కానిస్టేబుల్ శిక్షణలో భాగంగా కానిస్టేబుల్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన,నూతన సాంకేతికత పై శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల తరపున అధునాతన కంప్యూటర్ ను అందజేశారు. కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్.ఐ బి.మహేంద్ర కి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా స్టార్ చిరంజీవి జన్మ





**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 22**

పట్టణం లోని పడమటి బలిజ పాలెంలో మెగా స్టార్ చిరంజీవి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున భానాసంచా కాలిచి , కేకును కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిగా శ్రీను , ఏకాబరం విశ్వనాథ్, శేటి కొండయ్య, గోకరాజు మాధవరావు , శ్రీను, మేకల నరసింహారావు, శ్రీరామ్, సాకిరి సాయి చందు నాయుడు, తేజ, శిగ తిరుపాలు, పంది వంశీ, దారం మహి నాయుడు, శీగా భూపతి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ విజయం

### స్మార్ట్‌బ్రెయిన్స్ టెక్నాలజీస్‌లో

### 17 మందికి అవకాశాలు

**కందుకూరు, పెన్ పవర్, ఆగష్టు 22**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుకున్నారు. శిక్షణ నియామక విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో ప్రముఖ ఐటీ సంస్థ స్మార్ట్‌బ్రెయిన్స్ టెక్నాలజీస్ విద్యార్థులను ఎంపిక చేసింది. గ్రూప్ డిస్కషన్, వన్ టు వన్ ఇంటర్వ్యూ రౌండ్ల అనంతరం మొత్తం 17 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ ఎదుగుదల మా ప్రధాన లక్ష్యం. పరిశ్రమల అవసరాలకు తగ్గ శిక్షణ అందించడంలో మా కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రతి సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు మా క్యాంపస్‌కు రావడం ప్రమాణాలపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఈ విజయవంతమైన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కృషి చేసిన ఇనిస్టిట్యూట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. వడ్డి విక్రం రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు. ఆయన కృషి వలననే మా విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థల్లో అవకాశాలు లభిస్తున్నాయి అన్నారు.ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ పేర్కొంటూ ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు ప్లేస్‌మెంట్లలో సాధిస్తున్న విజయాలు గర్వకారణం. ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, నిర్వహణ దూరదృష్టి కలయిక ఫలితం. రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలను తీసుకురావడానికి కృషి చేస్తాం అని వివరించారు. ఈ డ్రైవ్‌ను ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్స్ సహిత్య, సుమలత, భారద్వాజ్, అకడమిక్ ఇన్‌చార్జ్ షేక్ నాగుల మీరవలి సమన్వయం చేసి విజయవంతం చేశారు.




# మాజీమంత్రి శిద్దా నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

*– శ్రావణమాసం శుక్రవారం; సందర్భంగా ఒంగోలు లోని వారి నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు.. లక్ష్మీ పద్మావతి, ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు*








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఆగష్టు 22**

వరలక్ష్మి వ్రతం పునస్కరించుకొని లక్ష్మీదేవిని శ్రీ వరలక్ష్మి దేవి గా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా లక్ష్మి పద్మావతి; భక్తిశ్రద్ధలతో అమ్మవారిని బంగారు, ఆభరణాల అలంకారంలో సాక్ష్యాత్తూ వరాలిచ్చే వరలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. వేద పండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు; లక్ష్మీ పద్మావతి దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం సునీత, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతి అమ్మవారికి పసుపు కుంకుమ, స్వర్ణ ఆభరణాలు, పట్టు చీర, కలువ; పుష్పాలు, కదంబ పుష్పాలు, సమర్పించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున హజారై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో భక్తులు ఆలపించిన అమ్మవారి భక్తి పాటలతో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం; శ్రీ వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన ముత్తైదువులకు శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కోడలు;శిద్దా శృతి, కుమార్తె మన్యం సునీత,మనవరాలు శిద్దా ఆరాధ్య; స్వయంగా అమ్మవారి; తీర్థప్రసాదాలు, పసుపు కుంకుమలు ముత్తైదువులకు అందచేసారు. వేద పండితులు శిద్దా రాఘవరావు



దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు,మన్యం సునీత లకు వేద ఆశీర్వదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో;ఒంగోలు ఎమ్.ఎల్.ఏ దామచర్ల జనార్ధన్



సతీమణి;దామచర్ల నాగ సత్యలత, శిద్దా కుటుంబ సభ్యులు,ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు, చీమకుర్తి,దర్శి కి చెందిన వాసవి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

### డీఎస్పీ బాలసుబ్రమణ్యం




**కందుకూరు పెన్ పవర్ ఆగష్టు 22**

నియోజకవర్గంలో వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని డిఎస్పీ బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో రూపొందించిన విగ్రహాలు కాకుండా సహజసిద్ధంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ/ పందిళ్ళు/మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి ముందుగా పోలీస్ వారి అనుమతి తప్పనిసరగా తీసుకోవాలి అని అన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/ మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత ఉత్సవ నిర్వహకులు కమిటీగా ఏర్పడి, వారి వివరాలు పోలీస్ స్టేషన్ లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి అందజేసి అందరూ స్టేషన్ హాజరు అయ్యి సంతకాలు చేసి అనుమతి పొందవలెను అని తెలిపారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జాన మార్గం విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా పోలీస్ వారికి తెలియజేయాలి అని తెలిపారు.ప్రయివేట్ స్థలాలు, గ్రామా/ వార్డు/ పంచాయతీ కి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే గ్రామా/వార్డు/పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోని ఆ అనుమతి పత్రం ను పోలీస్ స్టేషన్ లో పోలీస్ వారికి అందచేయవలయును అని తెలిపారు.మండల పరిధిలో ప్రధాన రహదారులకు, ముఖ్య కూడళ్ళలో ట్రాపిక్ కు, ప్రజలకు, ఇబ్బంది కలిగే విధంగా విగ్రహాలు పెట్టరాదు. పెద్ద పెద్ద బ్యానర్లు, ఫ్లెక్సీలు, పొలిటికల్ గా రెచ్చగొట్టే విదంగా ఫ్లెక్సీలు మరియు బానెర్లు పెట్టరాదు. రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించరాదు అని అన్నారు.అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల తదితర శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకుని, వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక దీనితి పందిళ్ళు/మండపాలు వద్ద అగ్ని మాపక ఉపకరణాలలో భాగంగా ఇసుక నీటి క్యాన్లను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, గుడ్లూరు సిఐలు అన్వర్ బాషా, మంగారావు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉన్నతాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన హైకోర్టు

**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 22**

కందుకూరు ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, నెల్లూరు రీజనల్ మేనేజర్ మరికొందరిపై ఆర్టీసీ డ్రైవర్లు అయినా కూనం వెంకట్రామిరెడ్డి, కొండ శ్రీనివాసరావు, దాసరి రమణయ్య, కొమ్మాలపాటి సుబ్బారావులు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉన్నతాధికారులు అన్యాయంగా అక్రమంగా డ్యూటీ చార్ట్ లు డ్రైవర్ల అభిప్రాయాలు తీసుకోకుండా సమయం ఇవ్వకుండా చాట్ లో డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసరావు, మురళి లకు హైకోర్టు చార్ట్ నిలుపుదల చేయాలని ఏప్రిల్ 7వ తేదీ చెప్పిన డిపో ఉన్నతాధికారులు కోర్టు మధ్యంతర ఉత్తరులను ఇచ్చిన తర్వాత కూడా యధావిధిగా చార్ట్ ను కొనసాగించడంపై శ్రీనివాసరావు మురళి బాబులు పై కోర్టు ధిక్కరణ నేరం కింద నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఆగస్టు 22వ తేదీన మురళి బాబు శ్రీనివాసరావులను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## కందుకూరు శివాలయంలో అద్భుతం



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 22**

స్కంధ పురి సోమేశ్వరాలయం లో ఉదయం 6:30 కి సూర్యకిరణాలు శివలింగాన్ని తాకాయి. ఆ సమయంలో దర్శనానికి వచ్చిన భక్తులు యీ అద్భుత దృశ్యాన్ని చూసి ఆనంద పరవశులయ్యారు. ఆఖరి శ్రావణ శుక్రవారం శివుడికి ఇష్టమైన మాస శివరాత్రి కావడం, ఇలాంటి శుభదినాన యీ అధ్భుత దృశ్యం చూసే భాగ్యం కలిగిందని భక్తులు ఆనందపడుతున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కారంపూడి లో ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు







**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 22**

మెగాస్టార్.డా.చిరంజీవి గారి 70వ జన్మదిన వేడుకలు ఈరోజు అనగా శుక్రవారం ఉదయం గం.11:30 ని లకు కారంపూడి బస్టాండ్ సెంటర్లో గల శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహం వద్ద,మెగా అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించడం జరిగినది. మొదటగా శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహానికి భారీ పూల దండను వేసి, తదుపరి చిరంజీవి గారి బర్త్ డే కేకును కట్ చేసి అభిమానులకు పంచి, అటుపిమ్మట చిరంజీవి గారి జీవన ప్రస్థానం గూర్చి స్థానిక అభిమాన సంఘ నాయకులు ప్రసంగించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నా అమర సైదారావు, టౌన్ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి బూస రామాంజనేయులు, తెలగనేని లక్ష్మయ్య,గణితి అమరయ్య, కారంపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేసానిపల్లి కృష్ణ బాబు, పెంద్రత్రి నాగేంద్రబాబు, యువ వ్యాపారవేత్తలు మొహమాటం శివ బాబు, బండారు వీరేశ్వర రావు, ఎస్ఎంకె నాయుడు, మిరియాల వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు,కోరే సత్యం,తోట రంగారావు,చలవాది సాయి, తోట అల్లయ్య,నున్న జనార్దన్, చింతపల్లి రామ్మూర్తి, రావు దోర్నాల నాగిరెడ్డి,లింగాల శ్రీను, వడ్లమూడి హనుమంతరావు, బడిగాడుగల పేరయ్య, బాను ,మణి,నరేంద్ర,వీరస్వామి, తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మెగా అభిమానులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడమైనది.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు22**

మార్కాపురం పట్టణంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆ సంస్థ సభ్యులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ రెడ్డి మహిళా కళాశాల నుండి పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో చేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ మానవాళికి అవసరమైన మానవతా సంస్థను రామచంద్రారెడ్డి ఏర్పాటు చేయగా అంచలంచలుగా సేవకులు పెరిగి నేడు పశ్చిమ ప్రాంతంలో ఎన్నో సేవలకు ముందుందని అన్నారు. మానవుడి మరణాంతరం ఉపయోగపడే రథయాత్ర వాహనాలు, ఫ్రిజ్లు మానవతా సంస్థ అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు, శ్రీ రెడ్డి మహిళా కళాశాల బాలికలు, మార్కాపురం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి పల్లి గ్రామంలో పొలంబడి

**పెన్ పవర్ తర్లుపాడు ఆగస్టు 22**

రైతులు సాగులో నైపుణ్యాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పొలంబడి కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పి జోష్ణ దేవి వివరించారు. ఆరోగ్యవంతమైన పైరను పెంచడం, మిత్ర పురుగులను సంరక్షించుకోవడం, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడును సాధించటం పొలంబడి లక్ష్యమన్నారు. మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం గ్రామసభ నిర్వహించారు. పొలం బడిలో రైతులకు పంట విత్తిన దగ్గర నుండి పంట కోసే వరకు 14 వారాల శిక్షణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధి , విత్తన మొలకశాతం పరీక్ష,నీటి సామర్థ్యం పై ప్రయోగాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. రైతులకు మట్టి నమూనాల సేకరణ మరియు విత్తన శుద్ధి అనే అంశాలను ప్రదర్శన చేసి చూపించారు. పొలంబడి కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర , వి ఏ ఏ అరవింద్ కుమార్, చెన్నారెడ్డిపల్లి రైతులు పాల్గొన్నారు.




# సినీ చరిత్రలో చిరు అధ్యాయం సువర్ణలిఖితం -ఎమ్మెల్యే నసిర్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.22**

నటుడిగానే కాకుండా సమాజ సేవకుడి ఆదర్శం తెలుగు సినిమాను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నటుడు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నియోజకవర్గంలో ఘనంగా చిరు జన్మదిన వేడుకలు తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అధ్యాయం సువర్ణలిఖితమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని కొనియాడారు. పాతతరం, కొత్తతరానికి వారధిగా తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. వెండి తెరపై చిరంజీవి స్టెప్పులకు ఉర్రూతలూగని వారంటూ లేరని, అందరూ ఆయన అభిమానులేనని పేర్కొన్నారు. కేవలం నటుడుగానే కాకుండా బ్లడ్ బ్యాంక్ ద్వారా వేల మందికి సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడని చెప్పారు. స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి నలుగురిలో ఒక్కడిలా కాకుండా నలుగురికీ తానే మార్గదర్శకునిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని అన్నారు. చిరంజీవి వ్యక్తిత్వం, సహనం ఆయనకు కీర్తిని సంపాదించిపెట్టాయని తెలిపారు. చిరంజీవి సినిమా అంటే ఒక ఎమోషనల్ అని, అది కేవలం రెండున్నర గంటల సినిమా మాత్రమే కాదని అన్నారు. ఆయన సినిమాలు వినోదమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 29వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 22**

మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణమాసం 29వ రోజు శుక్రవారం తూనుగుంట్ల వంశీకృష్ణగౌతమి దంపతులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై ఉన్న పార్వతి అమ్మవారి సన్నిధిలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూరెల అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ మరియు సత్సంగము జరిగినది. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభం శుక్రవారం అలాగే చివరి రోజు కూడా శుక్రవారం రావటం చాలా విశేషం. విశ్వశాంతి కొరకు శుక్ర వారోత్సవ కమిటీ వారి సహాయ సహకారాలతో కంచిలో కొలువై ఉన్న కామాక్షి అమ్మవారి యొక్క అనుగ్రహం పొందిన మూక శంకరులు అందించిన మూకపంచ శృతి లోని పాదార వింద శతకం పారాయణ మరియు ఆర్గళాదేవి స్తోత్రము నారాయణ పంచాక్షరి మరియు చంద్రశేఖర అష్టకం పారాయణ ఇంటింటా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకరించిన అన్ని కుటుంబంలో వారికి మరియు మాటూరు స్వరూప, గృహలక్ష్మి, మద్దుల నలిని, ఎండురి సూర్యప్రభ, దర్శి శశికళ, బూరెలు ధనలక్ష్మి, సుజాత, టీ కన్యాకుమారి, శ్రీవాణి, బూరెల హేమ పద్మ, ఈ నాగరాజా టి సుజాత, లక్ష్మీపార్వతి, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా మెగాస్టార్

# కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 22**

నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదెల శివశంకర వరప్రసాద్ (చిరంజీవి) జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా చిరంజీవి సీనియర్ అభిమాని షేక్ రసూల్ ని జనసేన నాయకులు మరియు వీర మహిళలు ఘనంగా సత్కరించారు.తదుపరి అయన మాట్లాడుతూ చిన్న స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ తన అద్భుతమైన నటన, వినూత్న ఫైట్స్, డాన్స్, డిస్కో, బ్రేక్ మాస్, విభిన్న క్యాస్ట్యూమ్స్ తో తెలుగు సినీ పరిశ్రమలో ఐదు దశాబ్దాలుగా మెగాస్టార్గా వెలుగొందుతూ, విశ్వరూప నటనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన చిరంజీవికి నరసరావుపేట జనసేన తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జివిఎస్ ప్రసాద్, రంగిశెట్టి రామకృష్ణ, అచ్చుల సాంబశివరావు, షేక్ అద్రుఫ్, ఆర్కె యాదవ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, దమ్మవలం కొండలు, కృష్ణంశెట్టి ఏడుకొండలు, చిందుకూరి శ్రీనివాసరావు, అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, పసుపులేటి పార్ధసారథి, అడపాల వెంకటేశ్వర్లు, తెడ్ల వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, షేక్ మహబూబ్ బాషా, గొట్టిపాటి శివ, మల్లెపూల దుర్గాకుమారి, అంబటి రేణుక, జక్కం నిర్మల, జడ శ్రావణి, క్రోసూరి మాధవి, యనమల కొండలు, మధు, గురజాల వాసు, ఆళ్ల శ్రీకాంతు, ఏ హనుమంతరావు, మిరియాల సోమశంకర నాగ్, వనపర్తి విష్ణు, నక్క గోపి, నాగరాజు, బెల్లంకొండ సత్యనారాయణ (ఆర్ ఎం పి), బెల్లంకొండ ఈశ్వరరావు, గోలి అంకారావు, అడపాల శ్రీనివాసరావు, అడపాల శేషు, ఆకుల శేషయ్య, బత్తుల దుర్గాప్రసాద్, రామిశెట్టి అనిల్ కుమార్, జూపల్లి కోటేశ్వరరావు, కొమ్మవరపు మల్లికార్జునరావు, దేవయ్య, ఢిల్లీ నాయుడు, పానాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## భైరవకోనలో వైభవంగాసామూహిక

# వరలక్ష్మీ వ్రతాలు

### ప్రత్యేక పూజలు చేసిన మహిళలు
### కుంకుమార్చనలు నైవేద్యం, తీర్థ ప్రసాదాల వితరణ





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 22**

మండలంలోని భైరవకోన ఆలయ ఆవరణలో కార్యనిర్వహణ అధికారి డి. వంశీకృష్ణారెడ్డి మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు ఆదేశాలతో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతంను నిర్వహించారు వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు భక్తి శ్రద్దలతో ఎంతో వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులుప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.ఆలయం తరఫున మహిళలకు పూజా సామాగ్రిని పంపిణీ చేశారు భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు అర్చకులు వరలక్ష్మీ వ్రతం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అర్చకులు నైవేద్యం, తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కాపురంలో ఇస్కాన్ ఆల్ ఇండియా పాదయాత్ర





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 22**

కమల నిమయి ప్రభు ఆహ్వానం మేరకు ఆల్ ఇండియా ఇస్కాన్ పాదయాత్ర బృందం పట్టణానికి చేరుకుంది. ఇప్పటివరకు ఈ బృందం భారతదేశం అంతటా ఆరుసార్లు పాదయాత్ర చేసి ఏడవసారి బదిరి, ద్వారక పూరీ, శ్రీకూర్మం, మంగళగిరి, గుంటూరు మీదుగా మార్కాపురానికి చేరుకుంది. ఈ పాదయాత్ర వెంకచ్చామ దేవాలయం నుంచి చెన్నకేశవ స్వామి మాడ వీధులు గుండె బాలాజీ స్వీట్స్ ఎదురు గోపురం వద్ద వరకు సాగింది. అక్కడ ఆ రథానికి మహా హారతి జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, హిందూ సంఘ నాయకులు, దేవాలయాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 22,**
మండల కేంద్రమైన భట్టిప్రోలులోని విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధి లోని భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాలలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం గం 8 ల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె

## పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి

# 70వ జన్మదిన వేడుకలు..

### లాల్ బహుదూర్ కూరగాయల మార్కెట్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు.

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 22**
నరసరావుపేట చిరంజీవి యువత అధ్యక్షులు. అద్దేపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా స్థానిక లాల్ బహుదూర్ కూరగాయల మార్కెట్ సెంటర్లో జన్మదిన వేడుకలు జరిగాయి. నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లో చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు అద్దేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కేక్ కట్ చేసి, చిరంజీవి సినీ ప్రస్థానం, సామాజిక సేవలను కొనియాడారు. అనంతరం చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేశారు. చదలవడా అరవింద బాబు మాట్లాడుతూ – మెగాస్టార్ చిరంజీవి కరోనా సమయంలో ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి సినీ కార్మికులకు సేవలు అందించారు అని అన్నారు. అలాగే ఐదు కోట్ల వ్యయంతో సినీ ఇండస్ట్రీ కోసం హాస్పిటల్ నిర్మిస్తున్నారు అని అన్నారు. మెగా ఫ్యామిలీలు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు. ఇలాంటివారు అరుదుగా పుడతారు వీరిని కాపాడుకోవాటం మనఅందరిబాధ్యత అని చెప్పారు. అంతేకాకుండా చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఉచిత వైద్య శిబిరాలు, కరోనా సమయంలో ఆక్సిజన్ సరఫరా వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు అని చెప్పారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం హాస్పిటల్ నిర్మాణం కూడా చేపట్టారన్నారు. అయన యువతకు ఎంతో ఆదర్శ్యం అని కొనియాడారు. చిరంజీవి కుటుంబంతో ఎమ్మెల్యే కి ఉన్న సాహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో. రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ. భవిత స్కూల్ నందు. విద్యార్థులకు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాపు సంఘ అధ్యక్షులు పోతుల శంకర్, రామిశెట్టి సుబ్బారావు, రాయల శ్రీనివాసరావు, అల్లం శెట్టి మోహన్ రావు, రామ్మోహన్, మంచాలు తిరుపతిరావు, ధమలం కొండలు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాసరావు, నారదాసు వెంకటేశ్వర్లు, జూపల్లి కోటేశ్వరావు, పాశం కృష్ణారావు, ఢిల్లీ నాయుడు, మల్లయ్య, పుట్ట సాంబ, జక్కా వెంకటేశ్వర్లు, వెలిదండి శివ పోటు, అచ్యుతు, ఎర్రం శెట్టి.నరహరి, కాసా, లక్ష్మీ కుమార్, అలాగే బిజెపి నాయకులు రంగశెట్టి రామకృష్ణ, జనసేన పార్టీ నరసరావుపేట మండల అధ్యక్షుడు కిష్టం శెట్టి గోవిందరావు, రొంపిచర్ల అధ్యక్షులు అచ్చులు సాంబశివ, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు, పోతం శెట్టి రాము, జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బెల్లంకొండ అనిల్, వీర మహిళలు. మిరియాల సుబ్బమ్మ, నిర్మల, శ్రావణి మాధవి, అలానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నరసరావుపేట చిరంజీవి యువత అధ్యక్షులు అద్దెపల్లి ఆనంద్ బాబు, యువత ప్రధాన కార్యదర్శి గుప్తా, శ్రీకాంత్, బీమా సాంబయ్య, సంక నాగరాజు, మరియు చిరంజీవి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అభిమానులు కిష్టం శెట్టి సిద్దయ్య, కోటా మహేష్, దండూరి రాజేష్, మోదుగుల వేములయ్య, గొట్టిపాటి శివ, అడపా శీను, చౌడయ్య, యలమల కొండ, చావా అనీలు, కల్వకూరు సాయి, రాజనాల రామా, తిన్నలూరు వెంకట్రావు, గోలి అంకారావు, నీలం సాయి, మేడిశెట్టి హేమంత్, వెన్న సాయి, చింతా నాగరాజు, దాసరి నాగేశ్వరరావు, కొమ్మవరపు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, పొత్తూరిసురేష్, శివకోటి, కాళీ, ఇంటూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన స్వప్నం...

### సీఎం చంద్రబాబు హామీ..ఎమ్మెల్యే ఏలూరి చొరవ
### కొత్తగొల్లపాలెం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
### రూ.25 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం
### డిఎంఎఫ్ నిధులు మంజూరు చేసిన కలెక్టర్
### కొత్తగొల్లపాలెం ప్రజలకు త్రాగునీటి ఊరట
### సీఎం,ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తుల కృతజ్ఞతలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 22:**
కొత్తగొల్లపాలెం ప్రజల ఏళ్లనాటి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సీఎం చంద్రబాబు హామీతో, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం కొత్తగొల్లపాలెం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి డీఎంఎఫ్ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.25 లక్షలు మంజూరు చేసింది. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయితీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులతో పెద్దగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం పైప్‌లైన్ విస్తరణ, ఇంటింటికీ త్రాగునీరు అందేలా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించాయి. డీఎంఎఫ్ నిధులను కలెక్టర్ ఆమోదించడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే గ్రామంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు చేరనుంది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం లభించనుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ "మా ఊరిలో నీటి సమస్య చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతోంది. నేడు అది శాశ్వతంగా పరిష్కారం అవుతోంది. గత వైసిపి ప్రభుత్వం హయాంలో నీటి సమస్యను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. ఇంటింటికి కుళాయితో నీటి సరఫరా చేసేలా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే ఏలూరి కి ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి-ఎస్ఐ ఎం శివయ్య



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 22**
గణేష్ ని విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని భట్టిప్రోలు ఎస్ ఐ ఎం శివయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండల ప్రజలకు,వినాయక చవితి పండుగ సందర్భంగా పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు-పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకునేవారు,నిర్వాహకులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన వెబ్‌సైట్ ద్వారా"సింగిల్ విండో" విధానంలో ఆన్‌లైన్‌లో విగ్రహ,ప్రతిష్ట వివరాలు, నిర్వాహకుల, నిమ్మజ్జన తేది లతో సహా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. సదరు దరఖాస్తును పరిశీలించి,స్వయంగా పందిరి-మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని(ఎన్ ఓ సి) జారీ చేస్తామని,"వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా పరమైన నియమ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు,పందిళ్లు ఏర్పాటు చేయవద్దని, భట్టిప్రోలు ఎస్ ఐ శివయ్య తెలియజేశారు.

## బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల 22:**
సఖి వన్ స్టాప్ సెంటర్ అందించే సేవలు గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయ రంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది మరియు ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.









## చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ ఎస్.సి విభాగం కమిటీ మరియు తెలుగు మహిళ విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 22:**
తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ చిలకలూరిపేట మండల స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా చిలకలూరిపేట మండల ఎస్.సి సెల్ కార్యవర్గాన్ని మరియు తెలుగు మహిళ విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చిలకలూరిపేట మండల ఎస్.సి సెల్ కమిటీ అధ్యక్షులుగా అరిగిలా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జూపూడి సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే చిలకలూరిపేట మండల తెలుగు మహిళా విభాగం అధ్యక్షులుగా చాగంటి రమాదేవి ,ప్రధాన కార్యదర్శిగా మొండిద్దు జయలక్ష్మి ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్ మోహన్, బడుగు జాకబ్ రాజు, చిలకలూరిపేట మండల సమన్వయ కమిటీ తదితరులు పాల్గొనడం జరిగింది.